# సహకార విద్యుత్ సరఫరా సంఘం, లిమిటెడ్ ,సిరిసిల్ల
(రి.నెం.748/టి.డి)
సిరిసిల్ల-505 301(రాజన్న సిరిసిల్ల జిల్లా)

COMPLAINT NO.12

దరఖాస్తుదారుని పేరు మరియు వివరాలు: జోగినిపెల్లి సంపత్ రావు ,
నర్సింగా పూర్, బోయినిపల్లి.

విషయము: రాజన్న సిరిసిల్ల జిల్లా కో – అపారేటివ్ ఎలక్ట్రికల్ సప్లై సొసైటి సమస్యల గురించి తమరికి విన్నపం .

సమస్య – సలహా

| క్ర.సం | విషయము | వివరణ |
|---|---|---|
| 1 | పై విషయమును పురస్కరించుకొని తమరితో మనవి చేయునది ఏమనగా, మా సిరిసిల్ల జిల్లాలో ప్రతి గ్రామానికి సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శిలు మార్చి, తేది: 04-03-2026 శుక్రవారం రోజున ఈ.ఆర్.సి సమావేశానికి రావడానికి సెస్ ద్వారా వారందరికీ సమాచారం ఇవ్వవలసిందిగా కోరుతున్నాము . | 1.ఈ విషయమై తమరికి తెలియజేయునది ఏమనగా మార్చి 4 2026 తేదీన తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరి కమిషన్ వారి యొక్క బహిరంగ విచారణ గురించి తేదీ:08.01.2026 రోజున సాక్షి దినపత్రిక, ఈనాడు దినపత్రిక, టైమ్స్ అఫ్ ఇండియా దినపత్రిక, ద హిందూ దినపత్రిక మరియు సియాసత్ ఉర్దూ దినపత్రిక నందు బహిరంగ ప్రకటన జారీ చేయడం జరిగినది. |
| 2. | గతంలో ఈ.ఆర్.సి సమావేశానికి నూతనంగా ఎన్నికైనటువంటి సర్పంచ్ లను మరియు కార్పొరేటర్స్ ను వారిని ఆహ్వానించవలసిందిగా మీరు సెస్ మేనేజ్మెంట్ ను ఆదేశించాలని, గతంలో కూడా ఈ ఆర్.సి ద్వారా సెస్ సభ్యులను మరియు ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించడం జరిగింది. ఈసారి కూడా గ్రామాలల్లో ఉన్నటువంటి సమస్యలు వాళ్ల ద్వారా తెలుస్తుంది. కాబట్టి వారందరిని ఆహ్వానించి వారి ద్వారా సమస్యలను తెలుసుకోవలిసిందిగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయుచున్నాము. | 2. గౌరవ ఈ ఆర్ సి వారు ఆదేశిస్తే సెస్ మేనేజ్మెంట్ దానిని అమలు చేస్తుంది |
| 3. | సెస్ లో అవినీతి జరుగుతుందని 2023-24 సం లో స్టేట విజిలెన్స్ వారికి తెలియజయడంతో వారు సెస్ కు వచ్చి అన్ని ఆడిట్ కూడా చేయడం జరిగిందని, మరియు అధికారులను కూడా విచారించడం జరిగిందని మరి ఇలా జరుగుతుంటే సెస్ నష్టానికి ఎవరు బాధ్యులు, సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవలసిందిగా వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవలసిందిగా కోరుతున్నాము. | 3.విజిలెన్స్ వారి నివేదిక వచ్చిన తర్వాత తగిన చర్యలు చేపట్టబడును |
| 4. | మా కొ-ఆపరేటివ్ ఎలక్ట్రికల్ సొసైటీ ఎన్.పి.డి.సి.ఎల కు 1221,16,46,148.00 రూపాయలు బాకీ ఉన్నట్లు వారి ఇచ్చిన రిపోర్టు ప్రకారంగా తెలియుచున్నది. మరియు స్టేట్ గవర్నమెంట్ లో అన్ని రకాల సబ్సిడీలు రూ॥ | 4.సెస్ సిరిసిల్ల TGNPDCL కు చెల్లించవలసిన మొత్తం బాకి నందు రూ. 687.23 కోట్ల అసలు మరియు |

| | | |
|---|---|---|
| | 7,00,00,000/- తేది: 01-01-2026 ద్వారా ఇంత అమౌంట్ ఇవ్వడం జరిగింది. ఇన్ని రకాల సబ్సిడీలు ఇచ్చినప్పటికి ఇంత బాకీలో మునిగిపోతున్నదని, మొత్తం ఉన్న ఆస్తులు కోల్పోయినప్పటికి బాకీ తీరే పరిస్థితి కనబడడం లేదు.వెంటనే ఈ.ఆర్.సి వారు ఎన్.పి.డి.సి.ఎల్ లో విలీనం చేసుకోవలసిందిగా భారతీయ కిసాన్ సంగ్ కోరుతున్నది. | రూ. 546.44 కోట్లు సర్ చార్జ్ కలిసి ఉన్న ఇట్టి సర్ చార్జ్ ప్రభుత్వం నుండి రావాల్సిన సబ్సిడీలు TGNPDCL వారికి మంజూరు కాకపోవడం వల్ల పెరిగినది. ఇట్టి పరిస్థితుల్లో సంస్థకు వినియోగదారుల నుండి మరియు ప్రభుత్వం నుండి రావాల్సిన మొత్తం అసలు రూ. 709.25 కోట్లు మరియు సర్ చార్జ్ 206.0 2 కోట్లు రావాల్సి ఉన్నది . కావున ఇట్టి విషయాన్ని గమనించగలరు. |
| 5. | రాష్ట్రంలో కరెంట్ షాక్ తో చనిపోయినటువంటి వారికి ఎగ్జిగేషియా రూ॥ 5,00,000/- ఇవ్వడం జరుగుతుంది, మరియు ఖర్చులు పెరిగిన దృశ్వ ఎగ్జిగేషియా రూ॥ 10,00,000/- పెంచవలసిందిగా భారతీయ కిసాన్ సంగ్ తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. | 5. ఎక్స్‌గ్రేషియా పెంపు గురించి గౌరవ ERC వారు ఏమైనా ఆదేశాలు జారీ చేస్తే అమలు చేయబడును. |
| 6. | సెస్ లో టోల్ ఫ్రీ నెంబర్ ఉన్నది కాని గ్రామాల్లో ఎక్కువ అందుబాటులో లేదు. దానివలన ఎలాంటి లాభం జరగడం లేదు. దాని ఎన్.పి.డి.సి.ఎల్ టోల్ ఫ్రీ అనుసందానం చేయగలరని కోరుచున్నాము. | 6. సెస్ లో టోల్ ఫ్రీ నెంబర్ 18004250104 అందుబాటులో ఉంది మరియు టోల్ ఫ్రీ నెంబర్ కు అదనంగా మండలాల వారిగా సెస్ ప్రత్యేక వినియోగదారుల గ్రూప్ అమలు చేయుటకు సన్నాహాలు చేయుచున్నాము. |
| 7. | కరెంట్ సాక్షన్ తరువాత పోల్స్, మెటిరియల్స్ సరిగా ఇవ్వకుండా రైతునే కొనుగోలు చేసుకోమని కాంట్రాక్టర్ ద్వారా చెబుతున్నారు పోల్స్ ను రైతులు తీసుకుపోకుండా డిపార్ట్ మెంట్ వారు కాంట్రాక్టర్ తో పనిచేయించవలెను. | 7. మొత్తం మెటీరియల్స్ పూర్తిస్థాయిలో సెస్ ద్వారానే సరఫరా చేస్తున్నాము. |
| 8. | మా గ్రామంలో గతంలో కరెంట్ సాక్షన్ అయినప్పటికీ పోల్స్, మెటిరియల్ ఇవ్వకుండా రైతులే స్వయంగా వైరు వేసుకొని నడుపుతున్నారు. కాంట్రాక్టర్ ద్వారా జరిగిన పనికి కాంట్రాక్టర్ రైతులను అదనంగా డబ్బులు ఇస్తేనే మీ పని జరుగుతుంది అని రైతుల దగ్గర బినామ్ అకౌంట్స్ లోకి అమౌంట్ ను ట్రాన్స్ ఫర్ చేసుకోవడం జరుగుతుంది. ఈ కాంట్రాక్టర్ ఎవరి దగ్గరైతే వసూలు చేసాడో అట్టి డబ్బులను రైతులకు ఇప్పించవలసిందిగా మరియు కాంట్రాక్ట్ ను రద్దు చేయవలసిందిగా భారతీయ కిసాన్ సంగ్ కోరుతున్నది. | 8. కాంట్రాక్టర్ కు రైతులు ఎవరు కూడా డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. ఇట్టి విషయంలో తగిన ఎంక్వయిరీ చేసి రైతుల దగ్గర వసూలు చేసిన డబ్బులు ఏమైనా ఉంటే, వాటిని తిరిగి రైతులకు ఇప్పించడం జరుగుతుంది. |

| | | |
|---|---|---|
| 9. | రైతులకు, కాలువలకు మరియు వాగులకు కరెంటు పెట్టుకొనుటకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. సెస్ లో కరెంట్ సాకెన్ విషయంలో బోరుబావి అనేవి లేవని నిబంధనలతో ఇబ్బంది పెడుతున్నారు. | 9. ఇట్టి విషయంలో గౌరవ ERC వారు ఆదేశాలు జారీ చేస్తే వాటిని అమలు చేయడం జరుగుతుంది. |
| 10. | సి.జి.ఆర్.ఎఫ్ సమావేశాలు నెల రోజుల ముందు నోటిఫికేషన్ పంపినప్పటికి సెస్ వారు ఒక్కరోజు ముందు పేపర్ ఇచ్చి డివిజన్ స్థాయిలో ఉండేదాన్ని రెండు మండలాలకు పరిమితం చేసినచో రైతులకు ఇబ్బంది కాకుండా ఉంటుంది. సి.జి.ఆర్.ఎఫ్ ఎమి పనులు చేయుచున్నదో. ఖర పత్రములను గ్రామాలలో వారం రోజుల ముందు నుండి మైకు ద్వారా, డప్పు చాటింపు ద్వారా మరియు గ్రామాల్లో ఉన్నటువంటి సర్పంచ్ కు , కార్యదర్శి గారికి మరియు మండల ప్రెసిడెంట్ చైర్మన్ గార్లకు తెలియజేయవలసిందిగా కోరుచున్నాను. | 10.ఇట్టి విషయంలో తగిన చర్యలు చేపట్టుటకు సాధ్యాసాద్యాలను పరిశీలించి తగిన చర్యలు చేపట్టబడును. |
| 11. | ప్రతి గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ ఓవర్ లోడ్ అయినప్పటికి దానిని సరిచేయమని రైతులు కోరినప్పటికి చేయడం లేదు. కాని చేసినప్పటికి అదే ట్రాన్స్ ఫార్మర్ ప్రక్కన మరొకటి పెట్టడం జరుగుతుంది. అందుకు దూరం పెరగడం వలన లోఓల్టేజ్ వచ్చి మోటర్ కాలిపోవడం జరుగుతుంది. కావున ట్రాన్స్ ఫార్మర్ ఎక్కడ అవసరం ఉన్నదో అక్కడ పెట్టవలెను. | 11.ప్రతి గ్రామంలో ట్రాన్స్ ఫార్మర్ ఓవర్ లోడ్ అవుతూ ఉన్నది అనునది ఆవాస్తవం. ఏ గ్రామంలో ఏ ట్రాన్స్ ఫార్మర్ ఓవర్ లోడ్ అయినదో తెలిపినచో అట్టి ప్రదేశంలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. |
| 12. | ప్రతి గ్రామంలో లూజ్ లైన్స్ వలన పొలాలు దున్నేటప్పుడు, వరికోత కోసేటప్పుడు అనేక ఇబ్బందులుపడి హార్వెస్టర్ కూడా కాలిపోతుంది. వెంటనే లూజ్ లైన్స్ మరియు పోల్స్ ను సర్వే చేయించి జున్ లోపు వేయవలసిందిగా కోరుతున్నాము. ట్రాన్స్ ఫార్మర్ లైను మరియు అగ్రికల్చర్ లైను రోడ్డు వెంబడి వేయవలసిందిగా గతంలో ఉన్నవాటిని కూడా రోడ్డు వెంట వేయవలెనని కోరుతున్నాము. | 12.ప్రతి గ్రామంలో లూజ్ లైన్స్ ఉన్నవి అనుట అవాస్తవం. సెస్ సంస్థ పరిధిలోని అన్ని గ్రామాల్లో లూజ్ లైన్లు సరి చేయుటకు మిడిల్ పోల్స్ ఏర్పాటు చేసి, దశలవారీగా లూజ్ లైన్స్ సరి చేయడం జరుగుతుంది. |
| 13. | బోయినిపెల్లి మండలంలోని సెస్ ఆఫీస్ నిర్మాణం చేస్తామని చైర్మెన్ గత రెండు సంవత్సరాల నుండి మాట ఇస్తున్నప్పటికి ఇప్పటి వరకు ఎలాంటి కార్యక్రమం జరగలేదు. గతంలో ఉన్న భవనాన్ని కూలగొట్టడం వలన అట్టి స్థలము అన్యాక్రాంతం అయ్యే అవకాశం ఉన్నందున వెంటనే భవన నిర్మాణం చేయవలసిందిగా కోరుతున్నాను. | 13.బోయిన్పల్లి మండలం సెస్ ఆఫీస్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ల ప్రక్రియ పూర్తి అయినది. త్వరలోనే పనులు చేపట్టబడును. |

| | | |
|---|---|---|
| 14. | మిడిల్ మానేరులో మునిగిన గ్రామాల యొక్క ట్రాన్స్ ఫార్మర్లు మరియు మెటిరియల్స్ తీసినప్పటికి అది అమ్మినారా లేక అమ్మితే ఎన్ని డబ్బులు వచ్చాయో వాటి వివరాలు తెలుపవలసిందిగా కోరుచున్నాము. | 14.మిడ్ మానేరులో మునిగిన గ్రామాల యొక్క ట్రాన్స్ ఫార్మర్స్ మరియు మెటీరియల్స్ 2006 నుండి 2013 వరకు తొలగించి సెస్ స్టోర్స్ లో జమ చేయడం జరిగినది. అట్టి మొత్తం స్క్రాప్ ను వేలం ద్వారా అమ్మి వేయడం జరిగినది. |
| 15. | టర్న్ కీ 100% స్కీమ్ ఎప్పుడు ప్రవేశపెట్టినారు. జిల్లాలో ఎంతమందికి ఇచ్చారు, అది ఎవరి ప్రయోజనాలకు వాడుకున్నారు మరియు ఆ స్కీమ్ 2023 సంవత్సరంలో డైరెక్టర్ల ద్వారా తీర్మాణం చేసి ప్రభుత్వం వారికే ఇస్తున్నమని తెలియజేయడం జరిగింది. రద్దు చేసిన యెడల జనరల్ బాడీ లో ఎందుకు చర్చించకుండా మౌనంగా ఊరుకున్నారు. తనిఖీ కింద ఎవరెవరైతే 100% తీసుకున్నారో వారి వివరాలు తెలియజేయవలసిందిగా కోరుచున్నాము. | 15. 100% టర్న్ కీ స్కీం అనునది స్టోర్స్ నందు మెటీరియల్స్ అందుబాటులో లేని పరిస్థితుల్లో వినియోగదారుల అత్యవసర పరిస్థితిని బట్టి ఇవ్వడం జరిగింది. కానీ 100% టర్న్ కీ పనులు ఇవ్వడం వల్ల మెటీరియల్ లో నాణ్యత లోపం గుర్తించడం జరిగినది. కావున సెప్టెంబర్ 2023 సంవత్సరం లో 100% టర్న్ కీ స్కీంను నిలిపివేయడం జరిగినది. 2023 సెప్టెంబర్ నుంచి ఇప్పటివరకు రెండు ప్రభుత్వ సంస్థల పనులకు మాత్రమే 100% టర్న్ కీ స్కీం కింద సాంక్షన్ ఇవ్వడం జరిగింది. అట్టి సాంక్షన్ కాపీలు ఇందు వెంట జతపరచడం జరిగినది. |
| 16. | గతంలో వ్యవసాయ రంగానికి ఎస్.పి.డి.సి.ఎల్ ఏ విధానమైతే ఉందో దాన్ని మా దగ్గర సెస్ లో ఇంప్లిమెంట్ చేస్తామని జనరల్ బాడీలో తీర్మాణం చేసినప్పటికీ సెస్ లో ఎస్.పి.డి.సి.ఎల్ ఉన్న దానికంటే ఎక్కువ అమౌంట్ కలెక్ట్ చేయడం జరుగుతుంది. | 16. TGNPDCL మాదిరిగా సెస్ లో కూడా అదే విధానాన్ని అమలు చేయడం జరిగినది ఎక్కడా కూడా ఎన్పీడీసీఎల్ కంటే ఎక్కువ డబ్బులు వసూలు చేయడం లేదు. |
| 17. | సెస్ కరెంటు దొంగతనం జరగకుండా విజిలెన్స్ పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేయమని గత ఈ.ఆర్.సి వారికి విజ్ఞప్తి చేసినాకూడా ఇప్పటి వరకు చేయలేదు. మరియు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సి.జి.ఆర్.ఎఫ్ ఏర్పాటు చేసి సి.జి.ఆర్.ఎఫ్ ను పటిష్టం చేసినచో సమస్యలు గ్రామాలలో పరిష్కారం అవుతాయని తెలియజేయుచున్నాము. | 17.విజిలెన్స్ పోలీస్ స్టేషన్ మంజూరు కోసం ట్రాన్స్కో సీఎండీ గారికి నివేదించడం జరిగింది ట్రాన్స్కో వారు మంజూరు చేయగానే విజిలెన్స్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుంది కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో సిజిఆర్ఎఫ్ ఏర్పాటు చేయడం మనది గౌరవ విద్యుత్ నియంత్రణ మండలి వారి పరిధిలోని అంశము. |

| | | |
|---|---|---|
| 18. | కో-ఆపరేటివ్ ఎలక్ట్రికల్ సొసైటీ, సిరిసిల్ల చైర్మన్ గారు ఎన్నికైన నుండి చైర్మన్ అలవెన్స్ 50,000/-, ఇంటి అద్దె 50,000/- మరియు అదనంగా డైరెక్టర్ గా ఎన్నికైనటువంటి దానికి 5,000/- ఇవన్నీ చైర్మన్ తీసుకోవడం వలన ఎక్కడి వాళ్ళ అక్కడ ఏ రకంగా అందుతే అంతవరకు తీసుకోవడం జరుగుతుంది. నష్టపోతున్న సంస్థ నుండి ఈ రకంగా తీసుకోవచ్చునా? | 18. సహకార రిజిస్టర్ వారు నవంబర్ 2024 నుండి సెస్ చైర్మన్ గారి గౌరవ వేతనం 50వేల రూపాయలు మరియు ఇంటి అద్దె భత్యమును 50 వేల రూపాయలుగా నిర్ణయించి ప్రొసీడింగ్స్ RC.NO.COOPN-AUPT/PE/75/2023 తేదీ : 25.10.2024 జారీ చేసి ఉన్నారు. రిజిస్టర్ వారి ఆదేశాల ప్రకారమే సెస్ చైర్మన్ గారి గౌరవ వేతనం మరియు ఇంటి అద్దె అలవెన్స్ చెల్లించడం జరుగుతుంది. |
| 19. | ఇందిరమ్మ గృహాలు సాంక్షన్ ఆయన కట్టుకుంటున్న ఇళ్లపై కరెంటు వైర్లు ఉన్నచో తీసి ప్రక్కన జరిపి వేయాలని ఎస్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి ఎస్సీలకు ఆదేశించడం జరిగింది. అదే విధంగా సిరిసిల్లలో ఇందిరమ్మ పథకాలు సాంక్షన్ అయినటువంటి ఇండ్లకు కూడా అదే విదంగా వైర్లు తీసి ప్రక్కకు వేసినచో వారికి కరెంటు షాకు కాకుండా ఆదుకున్నట్లు అవుతుంది. దయచేసి వెంటనే వాటిని తొలగించవలసిందిగా విజ్ఞప్తి. | 19. ఇట్టి విషయంలో ఎన్ని ఇందిరమ్మ గృహాల పై నుండి కరెంటు వైర్లు ఉన్నవో సర్వే చేసి వాటిని తొలగించుటకు తగిన చర్యలు చేపట్టబడును. |
| 20. | కరీంనగర్ నుండి మల్లారం నుండి మరియు బోయినపల్లి మండలమునకు తీసుకుపోవడం వలన అనేక అంతరాయం కలుగుతుంది. బోయిని పెల్లి మరియు ఆచంపెల్లి లో కాని 133 కె.వి లైన్ వేసినచో వేములవాడ టౌన్, వేములవాడ రూరల్, బోయిని పెల్లి మండలం, గంగాధర మండలం నాణ్యమైన కరెంట్ అవకాశం ఉన్నది. మరియు బోయినిపెల్లి, సేరెళ్లలో 133 కె.వి లైన్ కొరకు ప్రపోజల్ పంపడం జరిగింది. దానిని వెంటనే సాంక్షన్ చేయవలసిందిగా భారతీయ కిసాన్ విజ్ఞప్తి చేయుచున్నవి. | 20. ఇట్టి విషయంలో క్షేత్రస్థాయిలో సర్వే చేసి సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగు ప్రతిపాదనలు TGNPDCL మరియు టీజీ ట్రాన్స్కో వారికి సమర్పించడం జరుగుతుంది |
| 21. | మా గ్రామంలో ప్రజావాణి గత ఏప్రిల్ లో ఏర్పాటు చేసినప్పటికి ఇచ్చిన వాటిని ఇంతవరకు గ్రామాలలో ఎలాంటి పని జరగకపోవడం బాధకరం సెస్ లో గ్రామాలలో సమావేశాలు ఏర్పాటు చేయాలని గత జనరల్ బాడీలో తీర్మాణం చేసినప్పటికి ఏ గ్రామానికి కూడా వెళ్లి అక్కడ సమావేశం ఏర్పాటు చేయడం లేదు. | 21. బోయిన్పల్లి మండలంలో ఇప్పటివరకు 18 ప్రజావాణి కంప్లైంట్లు నమోదు కాబడినవి వీటిలో 16 కంప్లైంట్ లను పూర్తిగా పరిష్కరించడం జరిగినది మిగిలిన రెండు కంప్లైంట్ లను క్షేత్రస్థాయిలో అడ్డంకులు రావడం వల్ల చేయలేక పోయాము వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తాము |

| | | |
|---|---|---|
| 22. | సెస్ విద్యుత్ ప్రజావాణి ఏర్పాటు చేసినప్పటికి మండల హెడ్ క్వార్టర్ ఆఫీసులో ఫోటోలు తీసుకొని పంపించడం మాత్రమే జరుగుతుంది. కాని గ్రామస్థాయికి వెళ్లి విద్యుత్ ప్రజావాణి ఏర్పాటు చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాము. | 22. గ్రామస్థాయిలో విద్యుత్ ప్రజావాణి ఏర్పాటు చేయడం అనే విషయంలో సాధ్యాసాధ్యాలను పరిశీలించి నిర్ణయం తీసుకోబడును. |

Bineapally 21/2/2024

పరిపాలనా సంచాలకులు

సెస్ లి॥ సిరిసిల్ల

**CO-OPERATIVE ELECTRIC SUPPLY SOCIETY LIMITED,**

Regd. No.748/TD
A Project Financed by REC Ltd.,
New Delhi, (A Govt. of India concerned)

SIRCILLA – 505 301
Dist: RajannaSircilla.
State: Telangana.

Office of the
Managing Director
CESS,Ltd.Sircilla

Q.NO.15

Memo.No. MD/CESS/AAE/COMML/D.NO. 2264 /24-25, Dt: 07 . 05 .2024

Sub :-CESS, Ltd. Sircilla – The estimate Proposal is for shifting of DTR's, 11KV line and LT lines which are obstructing to the work of construction of newly proposed Chinnalingapoor to Gopalraopally Railway Track from Railway Chainage No. 92700 to 109600in Thangallapally Section - Estimate – Sanctioned.

Ref:- 1) Lr.No.AAE/Op. Thangallapally /D.No.323/23-24,Dt: 12.03.2024
2) Lr.No.MD/CESS/AAE/Comml/D.No.2264/23-24,Dt: 27.03.2024

^^^

After careful examination of the proposal submitted in the above reference 1st cited by Addl.Asst.Engineer/Op. Thangallapally the Managing Director, CESS.Ltd: Sircilla has accorded sanction under 100% Turnkey basis for estimate cost of Rs.36731965/- (Material of Rs.25926082/- & Labour of Rs.10805883/-) & less credits of Rs.110988/-; Net amount of Rs. 36620977/- towards shifting of DTR's, 11KV line and LT lines which are obstructing to the work of construction of newly proposed Chinnalingapoor to Gopalraopally Railway Track from Railway Chainage No. 92700 to 109600in Thangallapally Section under major extension works.

The consumer has paid the required charges of Rs.3673255/- vide PR.No.24050300800044, Dated: 03.05.2024.

The sanction is accorded and registered as DCW- 07 /2024-25. Date: 07-05-24.

Encl: As above

**Managing Director,**
**CESS,Ltd,Sircilla**

To
The Asst.Divisional Engineer/Op. Thangallapally
The Addl.Asst.Engineer/Op. Thangallapally
The Addl. Asst. Engineer/Tech.
The Junior Accounts Officer/Work order

# CO-OPERATIVE ELECTRIC SUPPLY SOCIETY LIMITED,

Regd. No.748/TD
A Project Financed by REC Ltd.,
New Delhi, (A Govt. of India concerned)

SIRCILLA – 505 301
Dist: RajannaSircilla.
State: Telangana.

Office of the
Managing Director
CESS,Ltd.Sircilla

Memo.No. MD/CESS/AAE/COMML/D.NO. 1266 /24-25, Dt: 24.12.2024

Sub :-CESS, Ltd. Sircilla – The estimate Proposal is for extension of power supply to 1No. General connection of load 1KW under CAT-VII for Beerappa Temple to The Primary Sheep Development Co-Operative Society at Pallimaktha village of Konaraopet Section - Estimate – Sanctioned.

Ref:- 1) CESS/AAE/Op. Konaraopet/D.No.191/24-25,Dt: 03.12.2024
2) Lr.No.MD/CESS/AAE/Comml/D.No.1266/24-25,Dt: 07.12.2024

A A A

After careful examination of the proposal submitted in the above reference 1st cited by Addl. Asst.Engineer/Op. Konaraopet the Managing Director, CESS.Ltd: Sircilla has accorded sanction on 100% Trunkey basis for estimate cost of Rs.77443/- (Material of Rs.57053/- & Labour of Rs.20390/-) towards extension of power supply to 1No. General connection of load 1KW under CAT-VII for Beerappa Temple to The Primary Sheep Development Co-Operative Society at Pallimaktha village of Konaraopet Section under major extension works.

The consumer has paid the required charges of Rs. 11287/- vide PR.No.24121300800401, Dated: 13.12.2024.

The sanction is accorded and registered as MN-241 /2024-25. Date:24-12-24

Encl: As above

Managing Director,
CESS,Ltd,Sircilla

The Asst.Divisional Engineer/Op. Vemulawada,
The Addl.Asst.Engineer/Op. Konaraopet
The Addl. Asst. Engineer/Tech.
The Junior Accounts Officer/Work order